గుండెపోటుతో విశాలాంధ్ర విలేకరి ఆకస్మిక మృతి

విశాలాంధ్ర-మాకవరపాలెం : విశాలాంధ్ర దినపత్రిక మాకవరపాలెం విలేఖరిగా పనిచేస్తున్న లాలం సర్వం(48) శనివారం ఉదయం గుండెపోటుతో కన్నుమూశారు. సీనియర్ విలేకరిగా నర్సీపట్నం, మాకవరపాలెం మండలాలలో ఆయన పని చేశారు. మండలంలో విలేకరిగా ఎన్నో ప్రజా సమస్య లపై వార్తలు వ్రాసి వాటి పరిష్కారానికి కృషి చేశారు. సర్వం మృతితో మాకవరపాలెం మండలంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఇతనికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సర్వం ఆకస్మిక మృతితో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగింది. సర్వం భౌతికయాన్ని పలువురు పాత్రికేయులు, మండల నాయకులు సందర్శించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

దేశ ఐక్యతకు, మత స్వేచ్ఛకు తూట్లు పొడుస్తున్న మోడీ ఎన్డీఏ ప్రభుత్వం

- వక్ఫ్ చట్ట సవరణలను ఉపసంహరించుకోవాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ

విశాలాంధ్ర-అనకాపల్లి : దేశ సమైక్యతకు, మత స్వేచ్ఛకు తూట్లు పొడుస్తూ అర్ధరాత్రి తీసుకొచ్చిన వక్ఫ్ చట్ట సవరణలను ఉపసంహరించు కోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వెంకటరమణ డిమాండ్ చేశారు. రాజ్యాంగ వ్యతిరేక వక్ఫ్ చట్ట సవరణలను నిరసిస్తూ శనివారం అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ నిరసన చేపట్టారు. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈసందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ వక్ఫ్ చట్ట సవరణలు ప్రతిపక్షాల సూచించిన మేరకు ఏ ఒక్కటి పరిగణనలోకి తీసుకోకుండా మోడీ ప్రభుత్వం ఏకపక్షంగా పార్లమెంట్‌లో అర్ధరాత్రి బిల్లును ఆమోదింపచేసుకున్నదని, ఉభయ సభలనూ బుల్డోజ్ చేసిందని విమర్శించారు. దేశంలో మైనారిటీలు ముఖ్యంగా ముస్లింలను లక్ష్యంగా చేసుకున్న బీజేపీ దేశాన్ని మతం పేరిట విభజించేందుకు స్పష్టమైన ప్రయత్నం చేస్తున్నదన్నారు. మోడీ ప్రభుత్వం విభజించి పాలించు విధానాన్ని అనుసరిస్తూ మైనారిటీ వ్యతిరేక రాజకీయాలను అవలంభిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. బడా గుత్తేదారుల కోసం భూ సేకరణ లక్ష్యంగా సాగే ప్రయత్నమన్నారు. వక్ఫ్ బిల్లుపై చర్చ సమయంలో వక్ఫ్ బోర్డు డబ్బును మైనారిటీల సాధికారత కోసం వినియోగిస్తామని బీజేపీ నేతలు బూటకపు హామీలు ఇచ్చారని చెబుతూ మౌలానా ఆజాద్ స్కాలర్షిప్ పథకాల కింద మైనారిటీ విద్యార్థులకు ఇచ్చే స్కాలర్షిప్పు ఆపేయడం దారుణమన్నారు. ఇక చర్చి, క్రైస్తవ మైనారిటీల వ్యవస్థలు, ఆస్తులను లక్ష్యంగా చేసుకుంటే ఆశ్చర్యం లేదన్నారు. దేశ ఐక్యతకు, రాజ్యాంగంలో మత స్వేచ్ఛకు హామీనిచ్చే నిబంధనలకు విఘాతం కలిగిస్తూ మైనారిటీలు లక్ష్యంగా అమలవుతున్న విధానాలను ఎండగట్టాలన్నారు. ఎన్డీఏ బిజెపి మోడీ ప్రభుత్వ పద్ధతి చాలా ప్రమాదకరంగా మారిందన్నారు. వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ కేవలం నల్ల స్ట్రిప్పులతో నిరసన తెలిపినందుకు మూడు వందల మంది ముస్లింలకు యూపీ ప్రభుత్వం నోటీసులు ఇచ్చారని, కడపలో సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టినందుకు కేసులు పెట్టి జాకీర్ హుస్సేన్ ను జైలుకు పంపారని ఇవన్నీ మైనారిటీలను భయపెట్టడానికి కాకపోతే మరెందుకన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ టిడిపి, జనసేన ఎంపీలు ఉభయ సభల్లోనూ, ప్రతిపక్ష పార్టీ వైసిపి ఎంపీలు రాజ్యసభలోనూ వక్ఫ్ సవరణల బిల్లుకు మద్దతు ఇవ్వడం దారుణమన్నారు. మోడీ అమిత్‌షా కనుసన్నల్లోనే రాష్ట్రంలోని పాలక, ప్రతిపక్ష నేతలు వ్యవహరిస్తుండడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు రాజాన దొరబాబు, మాకిరెడ్డి రామునాయుడు, కార్యవర్గ సభ్యులు డి.వైట్ క్రాంతి, గురుబాబు, హరీష్, సంతోష్, నరాలశెట్టి సత్యనారాయణ, పోతురాజు, బండి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

గోవాడ షుగర్ ఫ్యాక్టరీకి నిధులను రప్పించే చర్యలు చేపట్టండి

సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణను కలిసిన జిల్లా కమ్యూనిస్టు నాయకులు

విశాలాంధ్ర-చోడవరం : ప్రభుత్వం నుండి నిధులను రాబట్టి డి.చోడవరం సహకార చక్కెర కర్మాగారం (గోవాడ) కార్మిక, కర్షకులను ఆదుకోవాల్సిందిగా ఏ.పీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో జిల్లా కమ్యూనిస్టు నాయకులు జాతీయ కార్యదర్శి నారాయణను శనివారం కలసి వినతిపత్రం సమర్పించారు. నర్సీపట్నంలో సదస్సుకు వచ్చిన కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణను అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో జిల్లా సిపిఐ కార్యవర్గం కలిశారు. ఈ సందర్భంగా కార్మిక నేత రెడ్డిపల్లి మాట్లాడుతూ చోడవరంలో ఉన్న షుగర్ ఫ్యాక్టరీ పూర్తిగా నష్టాల బాటలో ఉందని అక్కడ ఉన్న యాజమాన్యం పూర్తిగా రైతుకు, కార్మికులకు బకాయిలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తూ ఉన్నారన్నారు. కనీసం క్రషింగ్ చేయడానికి సరైన సామర్థ్యం లేకుండా నిరంతరం ఫ్యాక్టరీ ఆగిపోయిన పరిస్థితికి తీసుకొచ్చిన మేనేజింగ్ డైరెక్టర్ తీరుపై స్పందించి, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టిలో పెట్టి, షుగర్ ఫ్యాక్టరీకి పెట్టుబడి సహాయం కింద 32 కోట్లు విడుదల చేసే విధంగా కృషి చేయాలని కోరారు. అధికార ప్రభుత్వం నుండి నిధులు వచ్చే విధంగా చర్యలు చేపట్టి, చెరకు రైతులు,కార్మికులు, కాపాడాలని కోరారు. చోడవరం మాడుగుల నియోజకవర్గంలోని సుమారు లక్ష మందికి పైగా కార్మికులు కర్షకులు చోడవరం సదస్సుపై ఆధారపడి జీవనం సాగిస్తున్నట్లు తెలియజేశారు చోడవరం చక్కెర కర్మాగారాన్ని వ్యవసాయ కార్మికులను కాపాడాలని కోరారు. సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణను కలిసి, వినతి పత్రం అందజేసిన వారిలో రెడ్డిపల్లి అప్పలరాజు తో పాటు అనకాపల్లి జిల్లా సిపిఐ కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, రాజాన దొరబాబు, రైతు సంఘం నాయకులు సీత బెనం నాయుడు. కన్నయ్య దొర, సిపిఐ అనుబంధ సంఘాల నాయకులు, రైతు సంఘాలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-కశింకోట : స్థానిక రాజీవ్ గాంధీ ఆర్.ఇ.సి.ఎస్ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్న ఉచిత పాలిసెట్ శిక్షణా తరగతులకు హాజరవుతున్న సుమారు 130 మంది విద్యార్థి, విద్యార్థినులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.బి.ఉమా శంకర్ పంపిణీ అలాగే పాలిసెట్ ఎంట్రన్స్ పరీక్షకు సన్నద్ధం అగుటకు వారికి సూచనలు చేసారు. వచ్చే వారం నుంచి కళాశాలలోని అనుభవజ్ఞులు అయిన అధ్యాపకులతో ఇంజనీరింగ్లో గల వివిధ బ్రాంచీల గురించి, వివిధ ఉద్యోగ అవకాశాల గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. విద్యార్థులు రాబోవు 15 రోజులు కష్టపడి చదవాలని, అప్పుడే మంచి ర్యాంకు సాధించటం ద్వారా మంచి బ్రాంచిలో అడ్మిషన్ వస్తుంది అని, ప్రభుత్వ ఫీజు రీయింబర్స్మెంట్ పథకానికి అర్హత వస్తుందని తెలియచేసారు. కార్యక్రమంలో అసోసియేట్ ప్రిన్సిపల్ కర్రి శివ, విభాగాధిపతులు గణేష్, రమణకుమార్లు, ఆఫీసు సూపరింటెండెంట్ కె.శివరామ్ పాల్గొన్నారు.

వైసిపి జిల్లా స్పోక్స్ పర్సన్‌గా ఉమ్మిడి జగన్

విశాలాంధ్ర-అచ్యుతాపురం : వైసిపి జిల్లా అఫీషియల్ స్పోక్స్ పర్సన్‌గా మత్స్యకారుడైన ఉమ్మిడి జగన్‌ను అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా ఉమ్మిడి జగన్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి వైసిపి జిల్లా స్పోక్స్ పర్సన్‌గా ఎంపిక చేసిన మాజీ సీఎం జగన్, మాజీ ఎమ్మెల్యే కన్నబాబురాజుకు, జిల్లా అధ్యక్షులు భూడి ముత్యాలునాయుడు, అనకాపల్లి పార్లమెంట్ ఇంచార్జి ధర్మశ్రీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే వైసిపి మండల నాయకులకు ధన్యవాదములు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి వైసిపి జిల్లా కమిటీలో బాధ్యతలు అప్పగించినందుకు రానున్న రోజులలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు.

నుకాంబికా అమ్మవారి ఉత్సవాల్లో పిల్లల కోసం ఏర్పాట్లు సంతృప్తికరం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం

విశాలాంధ్ర-అనకాపల్లి : నుకాంబికా అమ్మవారి వార్షిక ఉత్సవాల్లో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలు మేరకు బాలల హక్కులు,వారి సంక్షేమానికి దేవస్థానం అధికారులు ప్రాధాన్యత కల్పించడం సంతృప్తి దాయకంగా ఉందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. శనివారం సీతారాం కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు,వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు,అనంతరం ఆలయ ప్రాంగణంలో కార్యనిర్వాహణాధికారి రాంబాబు,సిబ్బంది మురళిలతో కలసి కలయదిరిగారు,క్యూ లైన్లలో ఏర్పాటు చేసిన తల్లి పాలు పెట్టే ప్రత్యేక కేంద్రాలు,చంటి పిల్లలతో వచ్చే తల్లిదండ్రులకు,విభిన్న ప్రతిభావంతులైన పిల్లలకు ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యూ లైన్లు,పిల్లలకు వేడి పాలు,బిస్కెట్లు పంపిణీని పరిశీలించారు,ఆలయ ప్రాంగణంలో బాలల హక్కులు,వారి సంక్షేమానికి సంబంధిత చట్టాలు,ప్రభుత్వ పథకాలుపై ఏర్పాటు చేసిన బ్యానర్లు ఏర్పాటును పరిశించారు,దివ్యాంగ పిల్లలకు సమకూర్చిన ట్రై సైకిళ్ళు,ప్రత్యేక మెడికల్ క్యాంపులును పరిశీలించారు. అనంతరం కమిషన్ సభ్యులు సీతారాం మాట్లాడుతూ గత నెల ఐదున ఆలయ ప్రాంగణంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ జరిపిన సమీక్ష సమావేశంలో సూచించిన ప్రతీ బాలల అంశానికి ప్రాధాన్యత కల్పించడం సంతృప్తిదాయకంగా ఉందని అన్నారు,ఇదే స్ఫూర్తితో మాసోత్సవాల్లో బాలల హక్కుల పరిరక్షణలో ఎటువంటి ఉల్లంఘనలు జరగకుండా విజయవంతంగా ముగించాలని సూచించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి రాంబాబు మాట్లాడుతూ. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలు,రాష్ట్ర ప్రభుత్వ సూచనలు,సలహాలతో బాలల హక్కులకు పూర్తి ప్రాధాన్యత కల్పిస్తూనే విజయవంతంగా ముగిస్తామని చెప్పారు. ఈ పర్యటనలో దేవాదాయ శాఖ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి బోరు ఏర్పాటుకు భూమి పూజ

విశాలాంధ్ర-మునగపాక : మండలంలోని ఉమ్మలాడ గ్రామంలో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ సహకారంతో ముదిరాజ్ కాలనీలో జేజేఎంఎస్ నిధుల్లో తాగునీరు బోరు ఏర్పాటుకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురామ్ శనివారం శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మొల్లేటి నారాయణరావు, జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు మొల్లేటి ఆనంద్, పల్లి నరసింహారావు, బిజెపి నాయకులు సూరిశెట్టి రాము, వార్డ్ మెంబర్ కాండ్రేగుల మహాలక్ష్మి నాయుడు, మొల్లేటి పవన్, మద్దాల గణేష్, రాపేట్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంబాన్ని ఢీకొట్టిన కారు

ఇద్దరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట : మండలంలోని దిబ్బడి గ్రామం కెబి రోడ్డులో శనివారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. పాడేరు నుంచి బుచ్చయ్యపేట వైపు అతి వేగంగా వస్తున్న కారు దిబ్బడి సి ఎల్ సి చర్చ్ వద్ద విద్యుత్ స్తంబాన్ని బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదం లో కారు లో ప్రయాణిస్తున్న ఇద్దరి వ్యక్తులు కి గాయాలయ్యాయి. వేగంగా వచ్చి స్తంబాన్ని ఢీ కొట్టడం తో కారు ముందు భాగం పూర్తిగా నుజ్జు నుజ్జు అయింది. కారు బలంగా స్తంబాన్ని ఢీ కొట్టడం తో విద్యుత్ స్తంభం విరిగి రోడ్డు మీద పడింది. గాయపడిన వారిని స్థానికులు ఆసుపత్రి కి తరలించారు.

ఇంటర్ ఫలితాల్లో మెరిసిన విద్యార్థులు

విశాలాంధ్ర-అనకాపల్లి : ఇంటర్మీడియట్ బోర్డ్ శనివారం ప్రకటించిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో పట్టణంలో గల నారాయణ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ప్రథమ సంవత్సర ఫలితాలలో 98 శాతం, ద్వితీయ సంవత్సర ఫలితాలలో 95 శాతం ఫలితాలు సాధించి జిల్లాలోనే అత్యధిక ఫలితాలు సాధించి అనకాపల్లి బ్రాంచ్ ప్రథమ స్థానంలో నిలిచిందని కళాశాల ప్రిన్సిపాల్ కోన విశ్వేశ్వరరావు తెలిపారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో శరగడం యశస్విని,బుద్ధ రష్మిత , చిత్ర పూర్ణ భాస్కర్ లు 470 కి 464 మార్కులు సాధించారు. బైపీసీలో మంత్రి కావ్య శ్రీ 440 కి 428, ఎల్. డి. శ్రీకృతి 420 కి 425 మార్కులు సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సర ఫలితాలలో (ఎంపీసీ) ఎం. ఇందు శ్రీ 1000 కి 987 మార్కులు సాధించగా పూసర్ల లలితా దేవి 1000 కి 986 మార్కులు సాధించారు. అలాగే బైపిసి లో పొలమర శెట్టి అనూష 1000 కి 972, జెర్రిపోతుల రేష్మా 1000 కి 959 మార్కులు సాధించినట్లు తెలిపారు. అలాగే ఎంపీసీలో 460 మార్కులకు పైబడి 14 మంది, 450 మార్కులకు పైబడి 47 మంది సాధించినట్లు తెలిపారు. విద్యార్థులను డీజీఎం హనుమంతురావు, అసిస్టెంట్ డీజీఎం బి .నాగేశ్వరరావు, అనకాపల్లి బ్రాంచ్ ఏజీఎం బి. నాగేశ్వరరావులు అభినందించారు.

అనకాపల్లి : ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలను ఇంటర్ బోర్డు శనివారం ప్రకటించింది. ఈ ఫలితాలలో

పట్టణంలోగల శ్రీచైతన్య విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించారు. ఎంపీసీలో బోండా భువన కృతి 470/466 మార్కులు సాధించారు. అలాగే డి. ఇషిక, కె. పూజ చతుర్వే, వై. తేజ అనిరుద్ ముగ్గురు 470/465 మార్కులు సాధించారు. కె.ప్రసన్నలక్ష్మి, వి.భావన, కె.యశస్విని, ఎల్. శివకుమార్, వి.చరణ్ సిద్ధార్థ్, పి.శరణ్య, వై.నందినిలు 470/464 మార్కులు సాధించారు. అంతేకాకుండా 460 కి పైగా మార్కులను 31మంది విద్యార్థులు సాధించినట్లు ప్రిన్సిపల్ ఎం.వి. సుబ్బారావు తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఏవో ప్రతాప్‌కుమార్, ఏజీఎంలు కె.వి రమణ, పి. శ్రీనివాసరావు, డీన్ కె.బంగారుబాబులు అభినందించారు. విద్యార్థుల ఉత్తమ ఫలితాల సాధన శ్రమించిన అధ్యాపక బృందాన్ని అభినందించారు.

నర్సీపట్నం : వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగంలో పి. హర్షిక 976, ఈ లావణ్య 966,పి. తేజస్విని 942, ఎంపీసీ విభాగంలో ఎన్.జి. దుర్గారావు 875, ఎం పి హెచ్ డబ్ల్యు (ఎఫ్) ఎస్.కె.షర్మిల బషీర్ 966, ఎమ్ ఎల్ టి విభాగంలో కే బి బి ఎస్. వరప్రసాద్ 855, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎం పి హెచ్ డబ్ల్యు (ఎఫ్)విభాగంలో ఎం శ్రావణి 476, బి స్రవంతి 469, ఎంఎల్టి విభాగంలో ఎండి. హరికృష్ణ 436, బైపీసీ విభాగంలో ఎం. దేవిశ్రీ 381, ఎంపీసీ విభాగంలో బి.రజిత 377, మార్కులను

సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ ఏ ఎస్ ఎస్ జి దొరబాబు, డైరెక్టర్లు ఎ.వి.సురేష్ బాబు, బి. సునీల్ కుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వై.అప్పారావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.రమణ, అధ్యాపకులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

నర్సీపట్నం: ఇంటర్మీడియట్ ఫలితాలలో ఏబీఎం జూనియర్

కళాశాల విద్యార్థులు విజయకేతం ఎగరవేశారు. ఒకేషనల్ ఎల్ ఎమ్&డి విభాగంలో టౌన్ టాపర్లుగా ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఇ. జాహ్నవి 970 /1000, జి చిన్ని 961 /1000 మార్కులు సాధించగా బైపిసి ద్వితీయ సంవత్సరం విభాగంలో కె. కామాక్షి 934, సిహెచ్.వెంకట్ 922 మార్కులు సాధించారు. ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో ఎం.ప్రశాంతి 390 మార్కులు సాధించగా ఎల్ఎండి విభాగంలో పి. శ్రావణి 431 మార్కులు సాధించారు. కళాశాల టాపర్లుగా నిలిచిన విద్యార్థులను కరస్పాండెంట్ అంకంరెడ్డి గిరిబాబు, ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఒకేషనల్ ప్రిన్సిపల్ ఎన్.రామకృష్ణ, అధ్యాపకులు సత్యనారాయణ తదితరులు అభినందించారు.

కే.కోటపాడు: ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరం పబ్లిక్ పరీక్షల్లో కే కోటపాడు కళాశాల విద్యార్థులు 75% ఉత్తీర్ణత సాధించినట్లు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగమణి తెలిపారు. ప్రథమ సంవత్సరంలో 60 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా 36 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. ద్వితీయ సంవత్సరంలో 57 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా 43 మంది ఉత్తీర్ణత సాధించారని అన్నారు. బైపీసీ గ్రూపులో హాసిని అనే విద్యార్థిని 959 మార్కులు సాధించగా సిఇసి గ్రూపులో మామిడి పద్మ 910 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన కళాశాల విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు.

పాయకరావుపేట : ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో శ్రీ ప్రకాష్ విద్యార్థులు చక్కని ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించారని విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్ తెలిపారు. తమ కళాశాల నుండి 15 మందికి పైగా విద్యార్థులు 1000 మార్కులకు గాను 980 కంటే ఎక్కువ మార్కులు సాధించారని తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎం.పి.సి. నందు ఆర్.ఎస్.ఎస్. నగేష్ 464/470, జి.అనూష 460/470, కే. యామినీ జ్యోతిక 460/470, జి.లాస్య శ్రీ 460/470 మార్కులు, బై.పి.సి. నందు ఆర్.నాగ సూర్య భవ్య 429/440 మార్కులు సాధించారని తెలిపారు. అలాగే ద్వితీయ సంవత్సరంలో ఎం.పి.సి. నందు ఎ.హర్షిత 988/1000,

ఎస్.మేఘన 986/1000, బై.పి.సి.నందు ఎమ్. సత్య అక్షయ 986/1000, సిహెచ్. పూర్ణ శివాని 984/1000 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల అధినేత సిహెచ్.వి.కె నరసింహారావు, ప్రిన్సిపల్ వి.వి.ఎస్.బి. భానుమూర్తి, అకడమిక్ ఇంచార్జి డి.శ్రీలక్ష్మి తదితరులు అభినందించారు.

అచ్యుతాపురం : ఇంటర్ ఫలితాల్లో కైట్స్ కళాశాల విద్యార్థులు

అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారని కైట్స్ కళాశాలల కరస్పాండెంట్ రెడ్డి చిరంజీవి అన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాలలో కైట్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో అత్యధిక మార్కులు సాధించారన్నారు. ఎంపీసీలో పి.సుప్రియ 988/1000 (అనకాపల్లి జిల్లా ఫస్ట్), పి.హరిణి, 984/1000, ఎల్ శ్రావణి 978/1000, జి.పూజిత 966/1000, పి.సాయి వైష్ణవి 965/1000, పి.నీలిమ 961/1000, బైపీసీలో ఎం ప్రవళిక 964/1000 మార్కులు సాధించారన్నారు. మొదటి సంవత్సర ఫలితాలలో విద్యార్థులు ఎంపీసీలో వై.పూజిత 461/470(అచ్యుతాపురం మండల ఫస్ట్), శ్రీలేఖ 459/470, ఎంఇసిలో బి.కావ్యాంజలి 475/500 మార్కులు సాధించారన్నారు. ఇంతటి ఘన విజయాన్ని అందించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, కళాశాల అధ్యాపక బృందానికి కళాశాల కరస్పాండెంట్ రెడ్డి చిరంజీవి, డైరెక్టర్స్ రెడ్డి గణేష్, వి.ప్రసాద్, ఎ.శంకరరావు అభినందనలు తెలిపారు.

చోడవరం : ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో చోడవరం శ్రీవిజ్ఞాన జూనియర్ కాలేజీలో ప్రథమ సంవత్సరం చదువుతున్న బండారు జ్ఞాన ప్రసూన ఎంపీసీ గ్రూపులో లో 465 మార్కులతో అనకాపల్లి రూరల్ జిల్లాలో టాపర్గా నిలిచింది. ఉత్తమ ప్రతిభ సాధించిన ప్రసూన ను అభినందిస్తూ కాలేజీ యాజమాన్యం, అధ్యాపక సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు శనివారం వెలువడిన నేపథ్యంలో చోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష ఫలితాలు వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ ఉమా తెలియజేశారు. ఈ మొత్తం ఫలితాలలో వృత్తి విద్య విద్యార్థులు ముందంజలో ఉండగా, సాధారణ ఇంటర్ విద్యార్థులు వెనుకబడ్డారని చెప్పాలి. సెకండ్ ఇంటర్లో మొత్తం 147 మంది విద్యార్థులు పరీక్షలు హాజరుకాగా 53 మంది ఉత్తీర్ణత సాధించి 36% ఫలితాలు పొందారు. అలాగే గుర్తి విద్య కోర్సుల్లో 143 మంది విద్యార్థులు పరీక్షలు హాజరుకాగా 92 మంది ఉత్తీర్ణులై 64 శాతం ఫలితాలు సాధించారు. అలాగే ఇంటర్ మొదటి సంవత్సరంలో జనరల్ ఇంటర్లో133 మంది విద్యార్థులు పరీక్షలు133 హాజరుకాగా,23 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 17 శాతం ఫలితం సాధించారు. అలాగే మొదటి సంవత్సరం వృత్తి విద్య కోర్సుల్లో మంది విద్యార్థులు159 హాజరుకాగా,81మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 51శాతం ఫలితం సాధించారు. ఈ

పరీక్షల్లో సెకండ్ ఇయర్ లో టాపర్లుగా కాకినాడ వినయ్ 919 మార్కులు, సి కోమలి 9 12, ద్వారపురెడ్డి సందీప్ 867, పి శివ 838 , ఎం అప్పారావు 774 మార్కులు సాధించారన్నారు, అలాగే ఇంటర్ మొదటి సంవత్సరంలో టీ నాగ వర్షిని 410 మార్కులు, ఏ పవన్ కుమార్ 384, సిహెచ్ రిషిత 333 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. అలాగే ఉత్తి విద్య కోర్సుల్లో మొదటి సంవత్సరంలో కే అప్పలరాజు వై యమునా ఎన్ సుజాత కే హిమదీప్ జి గంగ భవాని వరుసగా ఐదు స్థానాలు పొందగా, ఒకేషనల్ ద్వితీయ సంవత్సరంలో వి పద్మశ్రీ, కే పద్మ, పి గణేష్ , జె నీరజ్ నాలుగు స్థానాల్లో అత్యధిక మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

యలమంచిలి : కొక్కరపల్లి డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకుల

కళాశాల విద్యార్థినులు శనివారం విడుదలయిన ఇంటర్ ఫలితాలలో తమ సత్తా చాటారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు అందరూ ఉత్తీర్ణత సాధించారు అని కళాశాల ప్రిన్సిపాల్ ఎం. మాణిక్యం అన్నారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 68 మంది విద్యార్థినులు పరీక్షకు హాజరవ్వగా వంద శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జి.భవాని (ఎంపిసి) 974 మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా సి.హెచ్. మౌనిక (బైపీసీ) 963 మార్కులు పొంది ద్వితీయ స్థానంలో, పి.మెర్సి, బి. రమ్యశ్రీ 943 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారని తెలిపారు. 68 మంది విద్యార్థినులకు ఏ.గ్రేడ్ 53 మంది, బి.గ్రేడ్ 14 మంది, ఒకరు సి గ్రేడ్ సాధించారన్నారు. తెలుగు, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులలో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన అధ్యాపకులని ఆమె అభినందించారు. ప్రథమ సంవత్సరం 92% ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఈ ఘనవిజయం సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

సబ్బవరం : మండలంలోని ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

ఉత్తమ ఫలితాలు సాధించి వికసించిన విద్యా కుసుమాలుగా నిలిచారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు జనరల్, ఒకేషనల్‌కి చెందిన విద్యార్థులు 249 మంది హాజరుకాగా 221 మంది ఉత్తీర్ణత సాధించి 90 శాతం ఫలితాలను అందించారని, అలాగే ప్రథమ సంవత్సరంలో 240 మంది విద్యార్థులు పరీక్షలు కు హాజరు కాగా 171 మంది ఉత్తీర్ణత సాధించి 71 శాతం ఫలితాలను అందించినట్లు ప్రిన్సిపాల్ పి మురళీధర్ తెలిపారు. అలాగే ఈ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఇంటర్మీడియట్ బైపిసి కి చెందిన కె. జయశ్రీ 1000 మార్కులకు గాను 943 మార్కులు సాధించి రికార్డు సాధించారన్నారు. ప్రథమ సంవత్సరం ఫలితాలలో బైపిసి కి చెందిన ఎస్ రోహిణి 440 మార్కులకు 410 మార్కులు సాధించి రికార్డు నెలకొల్పారని తెలిపారు. ఈ సందర్భంగా మెరిట్ సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు.

సబ్బవరం: మండలకేంద్రంలోని స్థానిక బాలయోగి గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలలో విద్యార్థులు ప్రతిభ సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ రామకృష్ణ తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 16 మంది పరీక్షలకు

హాజరు కాగా 16 మంది ఉత్తీర్ణత సాధించి శత శాతం ఫలితాలను అందించినట్లు ప్రిన్సిపాల్ ఎస్ రామకృష్ణ తెలిపారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులు 33 మంది పరీక్షలు హాజరుకాగా 31 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 94% ఫలితాలను అందించినట్లు ఆయన తెలిపారు. ప్రథమ సంవత్సరములో యలమల లోకేష్ ఎంఇసి గ్రూపునకు చెందిన విద్యార్థి 500 మార్కులు గాను 456 మార్కులు సాధించి రికార్డు నెలకొల్పారని అన్నారు. అలాగే జి.ఆదిత్య సిఇసి 500 మార్కులు గాను 429 మార్కులు సాధించారన్నారు. ద్వితీయ సంవత్సరం ఫలితాలలో సిఈసి గ్రూప్‌కి చెందిన కొటాన జగదీష్ 1000 మార్కులకుగాను 915 మార్కులు సాధించారని, ఎంఈసి గ్రూపుకి చెందిన జస్వంత్ 1000 మార్కులకు గాను 836 మార్కులు సాధించారని, బి.ఆకాశరాజ్ 1000మార్కులకు 836 మార్కులు సాధించారని తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

యస్.రాయవరం : ఇంటర్ సీనియర్ జూనియర్ పరీక్షల

ఫలితాల్లో శ్రీప్రజ్ఞ జూనియర్ కాలేజ్ మంచి ఫలితాలు సాధించాయి. శనివారం కళాశాల యాజమాన్యం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇంటర్మీడియట్ 2025 ఫలితాలలోని సీనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో పి .సాయి శ్రీ 976/1000, వి .జ్యోతి విజయ 965/1000, ఎంపీసీ విభాగంలో కే. భవాని 960 / 1000, కే.అశ్విని 920/1000, జూనియర్ ఇంటర్ విభాగంలో ఎంపీసీ టీ .ఝాన్సీ లక్ష్మి 460/470, పి.మనస్విని 456/ 470, కే. అక్షయ 4 52 /470, బైపిసిలో సిహెచ్ దివ్య 428/440, జి.లక్ష్మీ ప్రసన్న 421/ 440, సీఈసీలో యు.పల్లవి 421/500, ఐవిజి శ్రిత 404/500మార్కులు సాధించారు. దీంతో కళాశాల కరెస్పాండెంట్ రాము అధ్యాపకులు నూకరాజు, రమేష్, ప్రకాష్, రాజు, వెంకట్, సురేఖ తదితరులు అభినందించారు.

యస్.రాయవరం : జూనియర్ ఇంటర్ ఫలితాల్లో శ్రీ ఆదర్శ జూనియర్ కళాశాల మంచి కనపరిచారు కళాశాల కరస్పాండెంట్ ఎస్. సీతారామరాజు మాట్లాడుతూ జూనియర్ ఇంటర్ ఫలితాల్లో చుట్టుపక్కల మండలాలైన నక్కపల్లి కోటవురట్ల పాయకరావుపేట

ప్రాంతాలలో రాని ఫలితాలు శ్రీ ఆదర్శ జూనియర్ కాలేజ్ ఎంపీసీ విభాగంలో ఎం రమణమ్మ 464/470, ఏ. నందిని 464/470 మార్కులు, బైపిసి విభాగంలో జి.రేణుక 434/440 మార్కులు వచ్చాయని అన్నారు. సీనియర్ ఇంటర్ లో ఎస్ .పూజిత 981/1000 మార్కులతో ప్రతిభ కనబరిచినట్లు వెల్లడించారు వీరిని కళాశాల సిబ్బంది విద్యార్థులు అభినందించారు.

పాడిరైతుల అభివృద్ధికి హెరిటేజ్ కృషి

విశాలాంధ్ర-అచ్యుతాపురం : పాడి రైతుల అభివృద్ధికి హెరిటేజ్ డెయిరీ కృషి చేస్తున్నదని డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు అన్నారు . శనివారం మండలంలో రామన్నపాలెం గ్రామంలో మేనేజర్ కూండ్రపు శేషు 42 మంది పాడిరైతులకు 2 కేజీల చొప్పున శనగపప్పు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చోడమాంబిక అమ్మవారు పండుగ సందర్భంగా పాడిరైతులకు శనగపప్పు అందజేశామన్నారు. పాలుకు అధిక ధరతో పాటు పాడి రైతుల ప్రయోజనం కోసం హెరిటేజ్ పాటుపడుతుందన్నారు. పాడిరైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ రెడ్డి కిషోర్ దరిమిరెడ్డి రాము రెడ్డి చిన్న రాము, డి నాయుడు, డి అప్పలనాయుడు, డి రాము, డి నాయుడు, డి లక్ష్మి, ఆర్ ధనలక్ష్మి, డి సత్యం, డి సన్నిబాబు, డి రాము, డి సురేష్ తదితర రైతులు పాల్గొన్నారు.

బల్క్ డ్రగ్స్ కంపెనీలు ఏర్పాటు చేయవద్దు

విశాలాంధ్ర-నక్కపల్లి : మండలంలో రాజయ్య పేట ప్రాంతంలో ప్రభుత్వం ఏర్పాటు చేయు తలపెట్టిన బల్క్ డ్రగ్స్ కంపెనీలు ఏర్పాటు చేయవద్దని కోరుతూ ఈరోజు రాజయ్య పేట లో భారీ ర్యాలీ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జీ.కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు మాట్లాడుతూ విదేశాలలో నిషేధించినట్టి, అదేవిధంగా కాకినాడ జిల్లా యూ. కొత్తపల్లి, తొండంగి ప్రాంతాలలో ప్రజలు వ్యతిరేకించినటువంటి ప్రజల ప్రాణాలకు, పర్యావరణానికి మత్స్యకారుల ఉపాధికి నష్టం కలిగించే అత్యంత ప్రమాదకరమైన బల్క్ డ్రగ్స్ కంపెనీలు ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయడం అత్యంత దారుణమని వెంటనే ప్రభుత్వం నిర్ణయం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఏర్పడినటువంటి హెటిరో డ్రగ్స్ మందులు కంపెనీ వ్యర్థ రసాయన జలాలు సముద్రంలో కలిసి మత్స్య సంపద నశించిపోయి మత్స్యకారులు ఉపాధి కోల్పోయి వలసలు పోతున్నారు. క్యాన్సర్ ఊపిరితిత్తులు, చర్మవ్యాధులు భారిన పడుతుంటే మరల ప్రభుత్వం మత్స్యకారులకి శాశ్వతంగా ఉపాధి లేకుండా చేయాలని ఈ ప్రాంతంలో నివసించే అవకాశమే లేకుండా చేయాలని విదేశాలకు చెందినటువంటి పెద్ద పెద్ద కార్పొరేట్ కంపెనీలతో చేతులు కలిపి వారి లాభాల కోసం ఇక్కడ నివసిస్తున్నటువంటి ప్రజల జీవితాలను చిందరవందర చేయడం కోసం పూనుకుందని ఒక విధంగా చెప్పాలంటే మత్స్యకారులపై యుద్ధం ప్రకటించిందని తెలిపారు. ఇక్కడ బల్క్ డ్రగ్స్ కంపెనీలు ఏర్పాటు చేయడం గురించి గ్రామ సభలు ఏర్పాటు చేయకుండా, ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించకుండా పర్యావరణ చట్టాలను ఉల్లంఘించి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విధంగా జనవరి 8వ తేదీన స్వయానా ప్రధానమంత్రి శంకుస్థాపన చేయడం అత్యంత దారుణమైనటువంటి పరిస్థితని తెలిపారు. ఈవిధంగా చట్టాలను ఉల్లంఘించి ప్రభుత్వాలు కార్పొరేట్ కంపెనీ లాభాల కోసం మత్స్యకారులు, కూలీలు, రజకులు కల్లు గీత కార్మికుల పొట్టలు కొట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే రాజయ్యపేట లో మత్స్యకారుల వేట కోసం ఫిషింగ్ జెట్టీ ఏర్పాటు చేసి మత్యకారుల ఉపాధిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం రాజేష్ సిపిఎం శాఖ కార్యదర్శి ఎం మహేష్ బాబు, విద్య కమిటీ చైర్మన్ కోడా కాశీరావు, మాజీ ఎంపీటీసీ పి. తాతీలు, జనసేన నాయకులు పి.స్వామి, మత్స్యకార నాయకులు జి సోమేశ్వరరావు, బి.నూకరాజు, బి.అప్పలరాజు, ఎం.నరేష్, జీ.అంజీ, సిహెచ్ తాతాజీ, ఎం.బాపూజీ, సిహెచ్, రాజు, పి.ఏడుకొండలు, కె.భూలోక, పి.వీరన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రతి నెలా దేవాలయాల్లో పౌర్ణమికి సామూహిక హారతివ్వాలి

విశాలాంధ్ర-రాంబిల్లి : చైత్ర పౌర్ణమి పురస్కరించుకుని దేవాలయాలలో సాయంత్రం యలమంచిలి,అచ్యుతాపురం, మునగపాక, రాంబిల్లి మండలాలలో శనివారం నిర్వహించిన సామూహిక హారతి కార్యక్రమంలో అదిక సంఖ్యలో మహిళలు స్వయంగా పాల్గొన్నట్లు సమరసతా సేవా ఫౌండేషన్ యలమంచిలి సబ్ డివిజన్ ప్రతినిధి కొల్లి అప్పారావు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన గ్రామాల్లో వ్యక్తులపైన, గృహాలపైన, దేవాలయాల పైన దుష్టశక్తులు ప్రభావం పడుతుందన్నారు. ఆయురారోగ్యాలతో జీవించేలా అందరినీ ఆశీర్వదించమని ఆ భగవంతుని ప్రార్థిసూ ప్రతీ ఇంటినుండి మూడు హారతి బిళ్ళలు తీసుకురావాలని ఒకటి తను బాగుండాలని,రెండవది తన కుటంబం బాగుండాలని,మూడవది తన గ్రామం బాగుండాలని కోరుకుంటూ సామూహికంగా హారతి ఇవ్వాలని, దుష్టశక్తులు నశించి, దోషాలు తొలగి నిత్యం శుభాలు కలుగుతాయని,ప్రతినెల దేవాలయాలలో పౌర్ణమికి సామూహికహారతి ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ ప్రతినిధి కొల్లి అప్పారావు, కన్వీనర్ బి వి రమణ,మండల కన్వీనర్లు రాజాన సత్యన్నారాయణ,గొర్ల వరలక్ష్మి,గుడివాడ రమణ,రెడ్డి చోడపల్లి సత్యం,,ఆడారి శ్రీనాద్, ఆడారి లక్ష్మణరావు, సూరాడ నూకరాజు, చింతకాయ గగన్ కుమార్, బీశెట్టి దేవి ,బంటు రాము,పూడిలక్ష్మి,సుబ్బలక్ష్మి,వీరమణి తదితరులు వారి వారి గ్రామాలలో పాల్గొన్నారు.

సంఘమిత్ర పశుగ్రాస రైతు ఉత్పత్తిదారుల సంస్థపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-వి.మాడుగుల : మాడుగుల మండలం కేజే.పురం గ్రామ సచివాలయంలో మండలంలో ఉన్న అన్ని గ్రామాల పాడి రైతులకు సంఘమిత్ర పశుగ్రాస రైతు ఉత్పత్తిదారుల సంస్థ గురించి అవగాహన కల్పించారు. సభ్యులుగా నమోదు చేయించడం గురించి సంఘమిత్ర ఫాడర్ ప్రొడ్యూసర్స్ అండ్ గ్రోవర్స్ కోఆపరేటివ్ సొసైటీ నుంచి ప్రెసిడెంట్ చిట్టెమ్మ, వైస్ ప్రెసిడెంట్ అప్పలనాయుడు, సొసైటీ మెంబర్లు హాజరయ్యారు. మాడుగుల పశువైద్య శాల సహాయ సంచాలకులు డాక్టర్ వి.చిట్టి నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కేజె.పురం, ఎం.కోడూరు పశు వైద్యాధికార్లు డాక్టర్ మణిలక్ష్మణ్, డాక్టర్ అరుణ కిరణ్ హాజరయ్యారు. అనంతరం డాక్టర్ వి.చిట్టి నాయుడు మాట్లాడుతూ మండలంలోని 45 మంది రైతులను మెంబర్లుగా నమోదు కావాలని కోరారు. సభ్యులుగా చేరాలంటే కనీసం రూ.500 నుండి రూ.2వేల వరకు షేర్ ధనం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమం పూర్తయ్యేసరికి 13 మంది పాడి రైతులు మెంబర్లుగా నమోదయ్యారు. మండలంలోని పాడి రైతులు ఇంకా ఎవరికైనా ఆసక్తి ఉంటే వారు కూడా మెంబర్లుగా నమోదు అవ్వడానికి సంబంధిత సచివాలయంలోని పశుసంవర్థక శాఖ సహాయకుల ను సంప్రదించాలని కోరారు.

బయ్యవరంలో 73వ ఉరుస్ చందనోత్సవం

విశాలాంధ్ర - కశింకోట : మండలంలోని బయ్యవరం గ్రామంలో ఉన్న హజరత్ అన్సర్ మద్ ని ఔలియా దర్గాలో 73వ ఉరుస్ చందనోత్సవం కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుల్లు ఎస్ కే బాబర్, జనాబ్ అబ్దుల్ మాకీమ్, ఇబ్రహీం, మరియు మత పెద్దలు దాడి రత్నాకర్ కి ఘనంగా స్వాగతం పలికి సాలువతో సత్కరించారు.

శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న మాడుగుల ఎమ్మెల్యే

విశాలాంధ్ర-వి.మాడుగుల : మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి శనివారం ఉదయం తిరుపతి శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలు, రాష్ట్రంపై ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

గ్రామీణ ప్రాంత క్రీడాకారులు ఉన్నత స్థాయికి ఎదగాలి

విశాలాంధ్ర-అచ్యుతాపురం : గ్రామీణ ప్రాంత క్రీడాకారులు క్రీడలలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని సర్పంచ్ కూండ్రపు విమలానాయుడు అన్నారు. శనివారం గత నాలుగు రోజులుగా జరుగుతున్న క్యాంపుకు విచ్చేసి అనకాపల్లి జిల్లా తరఫున రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులందరినీ పరిచయం చేసుకొని అభినందనలు తెలిపారు. అనంతపూర్ లో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులను కలిసి వారిలో జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన ముగ్గురు క్రీడాకారులకు ఆర్థిక సాయం అందించారు . గతంలో తను కూడా జాతీయ స్థాయి క్రీడాకారుడుని అని గుర్తు చేస్తూ, క్రీడలలో రాణిస్తే ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు.

మునగపాకలో గాలివాన గందరగోళం

- పడిపోయిన చెట్లు,నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు
- ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం

విశాలాంధ్ర -మునగపాక : మేజర్ పంచాయతీ మునగపాకలో మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో గాలివాన బీభత్సం సృష్టించింది. ఫలితంగా తాడి చెట్లు నేలకొరిగాయి. తాడి చెట్లు పడిపోవడం విద్యుత్ వైర్లు తెగిపోయి విద్యుత్ స్తంభాలు నేలమట్టమయ్యాయి. విద్యుత్తు సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి వెళ్లి పరిస్థితులను అంచనా వేసి యుద్ధ ప్రాతి పదికన ప్రయత్నాలు ప్రారంభించారు. చెట్లు పడిపోవడంతో అనకాపల్లి పూడిమడక రహదారి పై ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. స్థానిక తహసిల్దార్ ఎస్. ఆదిమహేశ్వరరావు దగ్గరుండి పనులను పర్యవేక్షించి ట్రాఫిక్ క్రమబద్ధీకరించారు.

వైసిపి నాయకులను కలిసిన లోచల సుజాత

విశాలాంధ్ర-గొలుగొండ : వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు సూచనలు సలహాలతో మరింత కష్టపడి పార్టీ అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షురాలు, ఏ ఎల్ పురం మేజర్ పంచాయతీ సర్పంచ్ లోచల సుజాత అన్నారు. శుక్రవారం విశాఖపట్నం వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో శాసన మండలి విపక్ష నేత ఎమ్మెల్సీ బొత్సా సత్యనారాయణ, మాజీ రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన కృష్ణ దాసు, అనకాపల్లి పార్లమెంటు సమన్వయకర్త కర్ణం ధర్మశ్రీని మర్యాదపూర్వకంగా కలిశి. కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా లోచల సుజాత మాట్లాడుతూ పార్టీ సీనియర్ నాయకులు సలహాలతో మారుమూల గ్రామాలో సైతం పార్టీ పునర్ వైభవానికి కృషి చేస్తామన్నారు. వీటికి గ్రామాల్లో ఉండే ప్రజాప్రతినిధులు పార్టీ కార్యకర్తలు పూర్తి సహాయ సహకారాలు అందించాలని అమె సందర్భంగా తెలియజేశారు.

తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు అన్ని నియోజకవర్గ పార్లమెంటు పరిధిలోని సంస్థాగత ఎన్నికలను మే 15వ తేదీలోపు నిర్వహించాలని తెలిపారు. ఈసందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గోకివాడ కోటేశ్వరరావు నోటిఫికేషన్ విడుదల చేస్తూ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మే 15వ తేదీ నాటికి మండల పరిధిలోని ఎన్నికల అబ్జర్వర్లను నియమించడం జరుగుతుందని అదేవిధంగా ఈఎన్నికలలో మహిళలకు, మైనారిటీ లకు, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా బూతు, గ్రామస్థాయి కమిటీలను ఏప్రిల్ 14వ తేదీ నుండి 20వ తేదీ మధ్య కుటుంబ సాధికారిక సారథులను ఏప్రిల్ 20తేదీ మధ్య క్లస్టర్ యూనిట్, మండల పరిధిలో అనుబంధ మరియు డివిజన్ కమిటీలను ఏప్రిల్ 23వ తేదీ నుండి 30 తేదీ మధ్య నియోజకవర్గం పరిధిలో అనుబంధ కమిటీలు మే 1నుండి 7వ తేదీ మధ్య పార్లమెంట్ కమిటీ పార్లమెంట్ పరిధిలో అనుబంధ కమిటీలను మే 8 నుండి 15వ తేదీ మధ్య నిర్వహించాలని నోటిఫికేషన్ విడుదల చేశారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర-నర్సీపట్నం: ఎన్.జే.హెచ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా శనివారం విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం డిబేట్ కాంపిటీషన్లు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందని విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మంత్రం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నాని, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి



విశాలాంధ్ర-పాయకరావుపేట : ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతోపాటు మౌలిక సదుపాయాలు సక్రమంగా ఉన్న నేపథ్యంలో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మండలంలోని వెంకటనగరం పాఠశాల హెచ్ఎం సిహెచ్ఎన్ దొర, ఉపాధ్యాయులు హరికృష్ణ కోరారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక సదుపాయాలు ఉన్నాయని వివరిస్తున్నారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరుతున్నారు.

ఆ వీడియో పాతది : సీఐ జి.అశోక్ కుమార్

విశాలాంధ్ర-అనకాపల్లి : మండలంలోని పిసిని కాడ గ్రామంలో శివాలయం వద్ద 2018 ఏప్రిల్ 10న ఇద్దరు బాలలు వికృత చేష్టలతో భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తించిన వీడియో సామాజిక మాధ్యమాలలో ఇప్పుడు వైరల్ అవుతున్న విషయంపై రూరల్ సీఐ జి అశోక్ కుమార్ స్పందించారు. శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2018లో జరిగిన ఘటనపై అప్పుడే కేసు నమోదు చేసి ఇద్దరు బాల నేరస్తులను గుర్తించి విశాఖపట్నం 2వ అడిషనల్ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు, బాల నేరస్తుల కోర్టు ముందు హాజరుపరచగా, కోర్టు ఆదేశాల మేరకు జువనైల్ హోమ్‌కు తరలించారు. అనంతరం వారికి 2018 నవంబర్ 22 న కోర్టు శిక్ష కూడా విధించిందని తెలిపారు. అయితే ఈనెల 11 వైరల్ అవుతున్న వీడియో గత సంఘటనకు సంబంధించింది. వాస్తవాలు తెలుసుకోకుండా ఈ వీడియోను ప్రస్తుత ఘటనగా చెబుతూ సామాజిక మాధ్యమాలలో షేర్ చేయడం, కామెంట్లు చేయడం వల్ల ప్రజల్లో అపోహలు కలుగుతున్నాయని అన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా ఎవరూ ఎటువంటి వీడియోలు షేర్ చేయపద్దని, చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ జి.అశోక్ కుమార్ హెచ్చరించారు. ఆయనతోపాటు ఎస్సై రమేష్ ఉన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహిలించాలంటే తల్లిదండ్రులు తమ సమయాన్ని కేటాయించాలి

ప్రతిభ కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ

విశాలాంధ్ర -సబ్బవరం: విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే తల్లిదండ్రులు తమ పిల్లల కోసం తమ సమయాన్ని కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రతిభ విద్యాలయం కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ అన్నారు . మండల కేంద్రంలోని స్థానిక ప్రతిభా విద్యాలయంలో శనివారం జరిగిన లిటిల్ అచీవర్స్ డేకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎన్నో కలలు కని విద్యార్థులను చదువులు చదివిస్తారని, కానీ విద్యార్థుల కు మంచి అలవాట్లు, సత్ప్రవర్తన పొందడానికి తమ సమయాన్ని తమ పిల్లల కోసం కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. అందువలన ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల చదువులు పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచి సమయాన్ని కేటాయించాలని కోరారు. అంతకుముందు తల్లిదండ్రులకు పలు గేమ్స్ నిర్వహించారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన పలు సంస్కృతిక కార్యక్రమాలను తల్లిదండ్రులు తిలకించి హర్షం వ్యక్తం చేసారు. అదే విధంగా పాఠశాల ప్రాంగణాన్ని పలు స్టాల్స్ ను ఏర్పాటు చేసి సుందరంగా రూపొందించడంతో పలువురు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అన్సీ జోసెఫ్, పాఠశాల డైరెక్టర్ ఆదిరెడ్డి శరత్, ప్రధానోపాధ్యాయురాలు కనక మహాలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నికల్ శిక్షణ విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-యస్.రాయవరం : పెదగుమ్ములూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్లో గల విద్యార్థులందరికీ పాలిటెక్నిక్ స్టడీ మెటీరియల్ను రాజ్ కమల్ ఫౌండేషన్ వారి ఆర్థిక సహాయంతో పిఆర్ టీయు ఎస్ రాయవరం మండల శాఖ ఉచితంగా అందించింది.సుమారుగా 110 మంది విద్యార్థులు గత వారం రోజులుగా నుండి శిక్షణకు పాయకరావురావుపేట, ఎలమంచిలి, కోటవురట్ల నియోజకవర్గాల నుండి విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరవుతున్నారు. వ్యవస్థాపకులు ఎర్ర మిల్లి జయరాం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి పేద విద్యార్థులను భరోసాగా రాజకమల్ ఫౌండేషన్ ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు భద్ర రావు మాట్లాడుతూ పాలిటెక్నిక్ కోచింగ్ ఉన్నతమైన భవిష్యత్తు నిర్మించుకోవాలని సూచించారు. కార్యక్రమానంతరం వింగ్స్ ఫౌండేషన్ సెక్రటరీ జయప్రకాష్ని పిఆర్టియు మండల శాఖ సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త సత్యనారాయణ, జిల్లా కౌన్సిలర్ రమేష్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, రిటైర్డు ఉద్యోగి నారాయణరావు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు నిర్మల స్వర్ణ గౌరీ తదితరులు పాల్గొన్నారు.

గత ప్రభుత్వంలోనే దళితులకు అన్యాయం

విశాలాంధ్ర-పాయకరావుపేట : గత ప్రభుత్వ హయాంలోనే దళితులకు అన్యాయం జరిగిన విషయాన్ని వైసిపి దళిత నాయకులు తెలుసుకోవాలని తెలుగుదేశం పార్టీకి చెందిన దళిత నాయకులు అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కూటమి ప్రభుత్వ హయాంలో దళితులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అమలు జరగడం లేదని వైసిపి నాయకులు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పల్లా విలియం కేరి మాట్లాడుతూ దళితులకు న్యాయం చేసే పార్టీ తెలుగుదేశం పార్టీ అని, దళితులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ పథకం 19,92,855 మంది లబ్ధిదారులకు అమలు జరుగుతున్నట్లు తెలిపారు. రూ. 477.30 కోట్లు కూటమి ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. సందేహాలు ఉంటే 1912 ఫోన్ చేసుకోవచ్చని అన్నారు . గత ప్రభుత్వంలో దళితులకు రక్షణ లేదంటూ వైసిపి నాయకులుపై విరుసుగుపడ్డారు. ఈ కార్యక్రమంలో టీడీపీ దళిత నాయకులు సూరా సుబ్రమణ్యం, గంపల చిన రాజు, బోడపాటి శ్రీను, ఎమ్మిలి దుర్గా ప్రసాద్, ముంజులూరి దుర్గా ప్రసాద్, చిరుకూరి పేర్రాజు, సీకోలు కొండబాబు, సలికే గోవింద్, బంగారి లక్షణరావు, కుందూరు కుమార్, బందుల నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

మోదకొండమ్మకు మంచినీటి ట్యాంక్ విరాళం



విశాలాంధ్ర-వి. మాడుగుల : మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామ దేవత శ్రీమోదకొండమ్మ అమ్మవారికి గ్రామానికి చెందిన వైసిపి మండల యూత్ అధ్యక్షులు కలిమి గోపాల్, వైసీపీ నాయకులు బోతిన జగదీష్ సుమారు 15 వేల రూపాయలు విలువ కలిగిన రెండు వేల లీటర్ల మంచినీటి ట్యాంకును ఆలయానికి విరాళంగా అందించారు. భక్తులు మంచినీరు తాగేందుకు ఉపయోగపడే విధంగా ట్యాంక్ అందజేయడంపై ఆలయ కమిటీ చైర్మన్ గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు హర్షం వ్యక్తం చేశ్వారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ముమ్మిన రమణబాబు, కోపరేటివ్ మాజీ అధ్యక్షులు పడాల అప్పలనాయుడు, గెంజి రమణ తదితరులు పాల్గొన్నారు.